విద్యార్థులు సమ్మె చేస్తున్నారు. కారణం వాళ్ళని పరీక్షల్లో కాపీ కొట్టుకోవడానికి అనుమతించక పోవడమే. ఆ సమ్మె గోపాల్ నడిపిస్తున్నాడు. ఆఖరి విషయం విని రామ్మూర్తి మాష్టారు ఆశ్చర్యపోయారు, బాధపడ్డారు.


ఆ ముందు రోజు గోపాల్ పరీక్ష రాస్తున్న రూమ్‌కే రామ్మూర్తి మాష్టారు ఇన్విజిలేటర్‌గా వెళ్ళారు. ఆయనను చూడగానే విద్యార్థులకు పచ్చి వెలక్కాయ గొంతులో పడ్డట్టయింది. ఆయనకి మహా 'స్ట్రిక్ట్' వాచరని పేరు. కాలేజీలో విద్యార్థులకీ, ఉపాధ్యాయులకీ కూడా ఆయనంటే గౌరవమేకాక, భయం కూడా వుంది. ఆయన వస్తే కాపీలు జరగనివ్వడు. అంతకు ముందు మూడు రోజులూ నిరాఘాటంగానే జరిగింది. మొదటి రోజు వాచర్లు మొహమాటపడ్డారు. కాని ఊళ్ళో ఉన్న మరో ప్రైవేటు కాలేజీలో మాస్ కాపీయింగ్ జరిగిందని తెలియడంతో మర్నాడు ఇక్కడ కూడా 'ఈజీ'గానే వదిలేశారన్నమాట.

దీనికీ బోలెడు కారణాలుంటాయి. ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న ఎవరికీ చూసి రాత జరుగుతుంటే చూసి, ఊరుకోవాలని ఉండదు. కాని కొందరు మాష్టార్లకి పిల్లల దగ్గర పాపులారిటీ కావాలి. విద్యార్థులతో మనకెందుకు లేనిపోని గొడవ అని కొందరు ఊరుకుంటారు. కొందరికి ప్రత్యేకమైన ఆసక్తి ఉంటుంది. తమకి కావలసిన పిల్లలకి మాత్రమే స్లిప్పు లందిస్తే మిగిలినవాళ్ళు ఊరుకోరుకదా! అందుచేత పక్షపాతబుద్ధి లేకుండా అందర్నీ చూసీ చూడనట్టు వదిలేస్తారు. ఇది కాక ఊళ్ళో రాజకీయ నాయకులు, ధనవంతులు, పెద్ద ఉద్యోగస్తుల పిల్లల్ని "కాస్త చూస్తూ ఉండమని" వత్తిడులెన్నో ఉంటాయి. కాబట్టి చాలామంది అధ్యాపకులు ఆదర్శాల్ని కాస్త వెనక్కినెట్టి, లౌక్యంగా పబ్బం గడుపుకుంటూ వుంటారు.

రామ్మూర్తి మాష్టారు అలాంటి వాడు కాదు. నిప్పులాంటి మనిషి. ఆయన ఈ రోజు ఈ గదికి వచ్చాడు. రోజూలాగే ఇవాళ కూడా గైడులూ అవీ తెచ్చుకున్నారుగాని ఎవరూ చదువుకుని రాలేదు. దానికి తోడు పేపరుకూడా కష్టంగా వుంది. చూసి రాయడమే కష్టం. చూడకుండా పాపం ఎలా రాయగలరు?

ఒక అరగంట గడిచాక కలాలు మరి ముందుకు సాగవని తేలిపోయింది. మాష్టారు ఏమీ పట్టనట్టు పచార్లుచేస్తున్నారు. విద్యార్థులకి మాత్రం చెమటలు పట్టేస్తున్నాయి. దిగులుగా, భయంగా, ఆత్రుతగా వుంది. ఒకడులేచి ధైర్యం చేశాడు. "సార్, ఈ ఒక్క రోజూ కొంచెం హెల్ప్ చెయ్యండి సార్. పేపరు చాలా కష్టంగా వుంది సార్. ప్లీజ్ సార్!" మాష్టారు తీక్షంగా చూశారు. ఒక్కొక్కడూ కోరస్‌గానూ, అనునయంగా ప్రాధేయపడడం ప్రారంభించారు. మాష్టారు పర్వతంలా స్థిరంగా వున్నారు. "నేను వాచర్‌గా ఉండగా అలాంటిది జరగడానికి వీల్లేదు. నిశ్శబ్దంగా మీకొచ్చినదేదో రాసుకోండి. లేదా పేపరిచ్చి వెళ్ళిపోండి. లేచి మాట్లాడినా, మళ్ళీ అడిగినా, ఛీఫ్‌ని పిలిపించి మాల్‌ప్రాక్టీస్ బుక్ చేయించాల్సి వుంటుంది" అన్నారు కఠినంగా. విద్యార్థుల ముఖాలు వాడిపోయాయి.

గోపాల్ తీవ్రంగా ఆలోచిస్తున్నాడు. ఇది ఫైనల్ ఎగ్జామ్. తన భవిష్యత్తుని నిర్ణయించే పరీక్ష. తను సంవత్సరమంతా క్లాసులకి ఎటెండ్ అవడంవల్లా, అప్పుడప్పుడు పుస్తకాలు తిరగెయ్యడం వల్లా కొంత రాయగలడు. హాల్‌లోని మిగిలిన వాళ్ళకంటే నయమే. కాని ఫస్ట్‌క్లాస్ తెచ్చు



**సమాజం తన విలువలను నిలబెటుకునేదాకా వ్యక్తి తన విలువలను ప్రతిష్ఠించుకోలేడు. అయితే సమాజం సొంతం మారేదాకా వ్యక్తి నిమిత్తమాత్రంగా వుండాలా? సమన్వయమెక్కడ?**

# ఊరిలో కొమ్మకోలు

కె. గోదావరిశర్మ




కోవడానికి అది చాలదు. పరీక్షల ముందు నెల రోజులు సమ్మెమూలంగా చదువు సాగలేదు. ఇంత సమ్మె చేశాక పరీక్షలు వాయిదా పడకపోతాయా అనే ధైర్యంతో వున్నారు విద్యార్థులు. కాని వాయిదాపడ లేదు. అర్ధాంతరంగా ఎదుర్కోవాల్సి వచ్చిన పరీక్షలకి కాపీయింగ్ తప్ప వేరే మార్గం కనిపించలేదు వాళ్ళకి. ఇప్పటి వరకు దానికి అన్నీ అనుకూలంగానే జరి గాయి.

నలుగురినీ చూసి తను చదువు మానెయ్యడం యెంత తెలివితక్కువ పనో గ్రహించాడు గోపాల్. మొదటి పరీక్షకి రాత్రంతా మేలుకుని కష్టపడి చదివి వచ్చాడు. కాని యిన్విజిలేషన్ లిబరల్‌గా వుండడంతో యెక్కువ కష్టపడడం అనవసరమని గ్రహించాడు: పుస్తకాల్లో యే ప్రశ్నకి జవాబు యెక్కడ వుందో తెలిస్తే చాలు. తనకి ఆ మాత్రం టచ్ వుంది. మిగిలిన పరీక్షలలో తనే రూమ్‌లో అందరికీ సహాయపడ్డాడుకూడా. మరి ఈ రోజు ఈయన మూలంగా తను పేపరు పాడు చెయ్యక తప్పదా? తనకి ఏ ఫస్టు క్లాసో వస్తే ఇంట్లోఅమ్మా, నాన్నా ఏమంటారు? తనేదో తెలివైనవాడనీ, ఫస్టు క్లాసు తెచ్చుకుంటాడనీ ఎదురుచూస్తున్న స్నేహితులు, టీచర్లు, బంధువులు, సీత-సీత! తప్పదు. ఎలాగైనా తను ఫస్టు క్లాసు తెచ్చుకోక తప్పదు.

గోపాల్ నిశ్చయం దృఢంగా వుంది. మాష్టారి నిశ్చయమూ దృఢంగానే వుంది ఫలితం సంఘర్షణ. గోపాల్‌లాంటి విద్యార్థి కాపి కొట్టడానికి అనుమతించమని అడగడం చూసి ఆశ్చర్యపోయారు మాష్టారు. "మిగిలినవాళ్ళ దాదేదో వాళ్లు చూసుకుంటారు. నీ పరీక్ష నువ్వు రాసుకోవోయ్" అన్నారు. "వాళ్ళకి కాదు సార్, నాకే కావాలి" అని గోపాల్ నిశ్చయింగా, నిర్భయంగా అడగడంతో ఆయనకి మతి పోయింది. మొత్తం విద్యా విధానంలోనే ఏదో లోపముంది. మంచి విద్యార్థులు

నెలకు రు. 1000/-లు సంపాదించండి

ఫొటోగ్రఫీ టీచర్ రు.6/-; డ్రాయింగ్ & పెయింటింగ్ గైడ్ రు. 8/-; ట్రాన్సిష్టరు రేడియో గైడ్ రు. 10/-; రేడియో గైడ్ రు. 10/-; వివాహపు జీవితం 100 బొమ్మలతో రు. 7/- మెడికల్ సెక్స్ గైడ్ 88 బొమ్మలతో రు. 10/-; టైలరింగ్ & కటింగ్ గైడ్ రు. 7/- 300 కుటీరపరిశ్రమ గైడు రు.15/-; ఎలక్ట్రిక్ గైడు రు. 10/- ప్రతి ఒక్కటి పోస్టేజి 1-50

ILFA BOOK DEPOT.
ALIGARH-25.



అందరినీ అలరించే
"జ్యోతి చిత్ర"
చదివి ఆనందించండి!



ఉచితం ఉచితం ఉచితం

తెల్ల మచ్చలు

ఏ రకం తెల్లమచ్చలైనాసరే వాని రంగు మరియు ఎఱ్ఱమచ్చలరంగు మా ప్రఖ్యాత ఔషధం "డాగ్ వినాశక్" వాడిన యెడల మూడు దినములలో మారును. అటుపైన మామూలు చర్మంవలె నుండి పోవును. ప్రచారం కొరకు 1 సీసా మందు ఉచితంగా పంపెదము. వెంటనే వ్రాయండి Address :

Samaj Kalyan (R.L. 78)
(P. o) Katri Sarai (Gaya)



దీర్ఘ వ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యం!



హస్త ప్రయోగం, అంగము చిన్నదై అవపర కాలమందు అసంతృప్తి, శుక్లనష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు, పోస్టు ద్వారా కూడా వైద్యం చేయబడును. వరిబీజము (బుడ్డ), మూత్ర వ్యాధులు ఆపరేషన్ లేకుండ.. రండి.

డా॥ దేవర, ఫోన్ 551, మార్వాడీ గుడి వద్ద, తెనాలి.

బ్రాంచి: 26. నార్త్ బోగ్‌రోడ్, మద్రాసు-17


కూడా చెడిపోవడానికి అదే కారణమేమో ననిపించింది ఆయనకి. నయానా, భయానా చెప్పారు. "నన్నిక్కడ కాపీ జరగకుండా చూడడానికి పంపించారు గాని, కాపీలకి సహాయం చేయమని కా" దన్నారు. "పరీక్షల ముందు ఏం అడిగినా బోధపరిచేవాడిని గాని ఇక్కడ ఒక్క ముక్క చెప్పకూడ" దన్నారు. చివరికి. "ఏం చెయ్యమంటావు? నేను అశక్తుడిని. రూల్స్ అతిక్రమించ కూడదు కదా!" అన్నారు. కాని కాపీకి మాత్రం అనుమతించలేదు. ఆయనతో మరి వాదించి లాభంలేదు.

పావుగంట తర్వాత ప్రశ్నాపత్రం కింద ఏదో పేపరుపెట్టి పకడ్బందీగా యెక్కిస్తున్న గోపాల్‌ని చూసి ఆయన హృదయం భగ్గుమంది. ఇంత చెప్పినా తెగించాడన్నమాట! రామ్మూర్తి మాష్టారు సహజంగా ఆవేశపరుడు కాదు. కాని ఈ సంఘటన తన వృత్తికే తలవంపు! తన ఆదర్శాలకే సవాలు! మరి ఆయన ఆగలేదు. కొద్ది నిముషాలలో ఛీఫ్ ఇన్విజిలేటర్ వచ్చి గోపాల్‌ని మూడు సంవత్సరాలు పరీక్షకి రాకుండా డిబార్ చేసి. మాష్టారి దగ్గర రిపోర్టు పుచ్చుకుని వెళ్ళిపోయాడు. దీనితో కొందరు మిగతా మాష్టార్లు కూడా ధైర్యం పుంజుకుని కొంచెం స్ట్రిక్ట్‌గా పని చెయ్యడం ప్రారంభించారు. విద్యార్థులలో అసంతృప్తి ప్రబలిపోయింది.

దాని ఫలితం అన్నమాట ఈ రోజు సమ్మె! రామ్మూర్తి మాష్టారు బాధపడ్డారు. కాలేజీ గేటు సమీపించే సరికే అక్కడంతా కోలాహలంగా వుంది. ఈ సమయానికి నిశ్శబ్దంగా పరీక్ష హాల్లో కూర్చోవలసిన విద్యార్థులు కాలేజీ బయటే హడావుడిగా తిరుగుతున్నారు. కొందరు లోపలికి వెళ్ళే వాళ్ళని వారిస్తున్నారు. కొందరు అరుస్తున్నారు. వాళ్ళ మాటలలో కొన్ని ఇలా వున్నాయి :

"అన్ని కాలేజీల్లోనూ హాయిగా కాపీ కొట్టుకుంటూంటే వీళ్ళకేవచ్చింది ఎక్కడ లేని స్ట్రిక్టునెస్సూను"

"మనకి మార్కులువస్తే వీళ్ళ జేబులో సొమ్ము ఏదో పోయినట్టు బాధపడతారు!"

"వీళ్ళలో ఎంతమందికి బుర్రలో సరుకుంది? ఏనాడూ క్లాసుకొచ్చి తిన్నగ పాఠాలు చెప్పరు. చిన్నప్పుడు వీళ్ళు పరీక్షలు యెలా వ్రాసయ్యారో మర్చిపోయి యిప్పుడు పెద్ద పతివ్రతల్లా పోజులు!"

"మనకిచ్చే కొశ్చన్ పేపర్లు వాళ్ళకిచ్చి ఆన్సర్ చెయ్యమను! ఎంతమంది పాసవుతారో చూద్దాం, కాపీలు కొట్టకుండా!"

## తిమింగలాల రక్షణ

ఇంటర్నేషనల్ వేలింగ్ కమిషనుకు చెందని దేశాల నుంచి తిమింగలాలను నిషేధిస్తూ జపాను ప్రభుత్వం వుత్తరువులు జారీచేసింది. ఈ వుత్తర్వులోని ప్రధానాశయం తిమింగలాలను రక్షించడమే. రానురాను తిమింగలాల సంఖ్య తగ్గిపోతున్నది. వీటికి తగు రక్షణ కల్పించాలంటూ ఇంటర్నేషనల్ వేలింగ్ కమిషను వారు గత సంవత్సరం జరిగిన ఒక సమావేశంలో తీర్మానించారు. దానికి అనుగుణంగా జపాను ప్రభుత్వం పై నిషేధపు టుత్తరువును ప్రకటించింది. ఈ వుత్తరువు జులై నుంచి అమలులోకి వచ్చింది. క్రిందటి సంవత్సరం జపాను 23 వేల టన్నుల తిమింగలాలను కమిషనుకు చెందిన దేశాల నుంచి దిగుమతి చేసుకున్నది. తిమింగలాలకు తగు రక్షణ కల్పించడానికి జపానులో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు.

"లంచాలిచ్చి. రికమెండేషన్లతోనూ లెక్చరర్లయిపోయి ఒక్కొక్కడూ పెద్ద పండితుడిలా పోజుకొడతాడు!"

"వీళ్ళ ఛీప్ పోలిటిక్సూ. తాగుడు. ముండల వ్యవహారాలు మనకి తెలియవనుకున్నారు కాబోలు!"

వాళ్ళని మందలించి లోపలికి పంపిద్దామనుకుని ముందుకి అడుగు వేసిన రామ్మూర్తి మాష్టారు ఈమాటలన్నీ కలగా పులగంగా చెవిన పడి ఆ ప్రయత్నం విరమించుకుని, తల వంచుకొని కాలేజీలోకి వెళ్ళిపోయారు. వాళ్ళు అంటున్న దానిలో అబద్ధమేమీ లేదు. ఈ రోజుల్లో రిక్రూట్ అవుతున్న కుర్ర లెక్చరర్లలో చాలామందికి వాళ్ళు చెప్పిన వన్నీ అన్వయిస్తాయి. అయితే మాత్రం. వీళ్ళకెందుకు? విద్యార్థులన్నాక వీళ్ళ చదువేదో వీళ్ళు చూసుకోక ఏ మాష్టారు ఎలా పోతే వీళ్ళకెందుకు? కాని అలా ఊరుకోరే? ఎవరిది తప్పు? ఎవరిని నిందించాలి?

మేడ మెట్లెక్కుతూ వుంటే గోపాల్ దిగి వస్తున్నాడు. బహుశా ప్రిన్సిపాల్ రూమ్‌నుంచికాబోలు. 'గోపాల్' పిలిచారు మాష్టారు. తల వంచుకుని తప్పించుకుని వెళ్ళిపోతున్న అతడిని చూసి "సాయంత్రం వోసారి అలా యింటికి

వస్తావా?" అంటూ వెళ్ళిపోయాడు గోపాల్.

ఆ సాయంత్రం తన ఇంట్లో గోపాల్‌ని కూర్చోబెట్టి తాపీగా చెప్పడం ప్రారంభించారు మాష్టారు. "చూడు నాయనా. నేను నీకు తండ్రిలాంటివాడిని నేను చెప్పే విషయాలు నామీద కోపం లేకుండా శ్రద్ధగా విను ఇది కాలేజీలో అందరితోకాక ఇక్కడ నీ ఒక్కడితో ఎందుకు చెపుతున్నానంటే నువ్వు కాస్త బుద్ధిమంతుడివి కనక. ఆవేశం లేకుండా ఆలోచించగలవు గనక." అని ఈ విధంగా ముందు అతడిని మానసికంగా హిప్నటైజ్ చేసి. అతని వేడిని తగ్గించి. అప్పుడు అసలు విషయానికొచ్చారు మాస్టారు.

"నిన్న జరిగినదానికి నాకెంతో విచారంగా వుంది. మాష్టారు ఇలా ఎందుకు చేశారా అని నీకు కోపంగా వుండవచ్చు. కాని తాపీగా ఆలోచించు. ఇప్పుడు నిన్ను కాపీ కొట్టుకోనిస్తే పాసవుతావు. ఏదో ఉద్యోగంలో ప్రవేశిస్తావు కాని. అదిమంచి పద్ధతేనా? నువ్వూ నీలాంటి విద్యార్థులు భవిష్యత్తులోకూడా యిలాంటి దొడ్డిదార్లే అలవాటు చేసుకోరా? చిన్నప్పుడు శ్రద్ధగా చదువుకోక కాపీకొట్టి పాసయితే దాని ఫలితం యిప్పుడు తెలియదు. ముందు ముందు తెలుస్తుంది. జీవితంలో ఒక లక్ష్యం. ఒక ఆదర్శం. కొన్ని ప్రిన్సిపుల్సు ముఖ్యంగాని. ఇప్పుడువచ్చే ఫస్టు క్లాసూ. సెకెండు క్లాసూ కాదు. ఏముంది? కొంచెం కష్టపడి చదివితే ఫస్టుక్లాసు తెచ్చుకోవచ్చు కాని కేరక్టర్— శీలం అన్నది ఎంత పవిత్రం! అది లేకపోతే ఇంకెన్ని ఉన్నా వ్యర్థంకదా!" ఇలాగే ఇంకొన్ని మంచి మాటలు చెప్పారు మాష్టారు. గోపాల్ పెదవి విప్పలేదు. వంచిన తల ఎత్తలేదు.

గోపాల్ వెళ్ళిపోయాక రాత్రి మాష్టారు డైరీలో ఇలా రాసుకున్నారు. 'ఈ రోజు నా మనసుకి నిండైన పని చేశాను. ఒక ప్రక్కదారినపడ్డ విద్యార్థిని సరైన దారిలో పెట్టాను ఉపాధ్యాయుడిగా నా కర్తవ్యాన్ని నిర్వహించాను నాకెంతో గర్వంగా ఉంది.

* * *

దాదాపు పదేళ్ళ తర్వాత రామ్మూర్తి మాష్టారు కుటుంబ సమేతంగా ఉత్తరదేశ యాత్రకు వెళ్ళారు ఢిల్లీలోని ఓ చిన్న హోటల్‌లో భోంచేస్తూండగా వాళ్ళ టేబుల్ పక్కనుంచి వెళుతూ ఓ కుంటికాలు వ్యక్తి హఠాత్తుగా ఆగాడు. అతడు గోపాల్. మనిషి దృఢంగా వున్నాడు గడ్డం. బట్టలు కొద్దిగా మాసి వున్నాయి కొద్దిసేపు నిశ్చలంగా చూసి "నమస్కారం మాష్టారూ" అన్నాడు కఠినమైన ముఖంతో. ఆ మాట


# ఋణం

వ్యాపారాభివృద్ధికొరకు ఆకర్షణీయమైన షరతులమీద భవనం వ్యాపారం షాపులు. భూములు. థియేటర్లు. లిమిటెడ్ కంపెనీలు. పరిశ్రమలు వగైరాలపై రు. 20,000 లేక ఆ పైన ఋణం లభించును.

వ్రాయండి లేదా సంప్రదించండి ఫోను 395126

SUPREME CORPORATION (BANKERS)

F-15 "EVEREST" 7th Floor, Near Famous cine laboratory, Tardeo Road, BOMBAY-400 034

ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో

'College of B.A. B.Com Entrance Correspondence Courses & Oral

Courses of study Matric Inter B.A. B.Com.

Opp II Town Police Station Visakhapatnam-20.

## Material Ready

Those who complete 20 years are directly eligible for B.A B.Com Entrance Courses without Minimum Qualification

Prospectus by M O 3-50 Tution fee Rs 200/-

*First Batch oral Classes Admissions are already started*




# చిత్రకళ



స్థాపితం 1957 ఫోన్ నెం. 846188

మీరు మీ ఇంటియందుండే తపాలా పాఠముల ద్వారా చిత్రకళ నేర్చుకొని రెండు సంవత్సరములలో ప్రథమ చిత్రకారులు కావచ్చును. భారతదేశము నుండియు విదేశముల నుండియు అనేకమంది మా విద్యాలయములో విద్యార్థులుగా చేరి ఉత్సాహంతో శిక్షణ పొందుచున్నారు.

మీరు కూడా ఈ సులభపద్ధతులలో చిత్రకళ నభ్యసించుటకు సమ్మతించుచున్నారా? వివరములకొరకు తొమ్మిది పదిపైసల స్టాంపులను పంపండి

SANTHANU CHITRA VIDYALAYAM. (J)

179 Singanna Chetty St. Chintadripet. MADRAS-2.

దేశంలో తెలుగుమాట వినిపించేసరికి మాష్టారికి ప్రాణంలేచివచ్చింది. పలకరించినదెవరో వెంటనే పోల్చుకోలేకపోయారు. పక్కనె ఉన్న కుర్చీలో కూర్చుని. స్టిక్స్ కుర్చీకి చేరబెట్టి. "నేను గోపాల్‌ని మాష్టారూ" అన్నాడు. మాష్టారికి ఆశ్చర్యమూ. ఆనందమూ కలిగాయి. క్రకాలు చూసి ఆందోళన కూడా పడ్డారు.

గోపాల్ అన్నాడు– "మిమ్మల్ని నేనెప్పుడూ మరచిపోలేను మాష్టారూ. నేనిప్పుడు ఈ స్థితిలో ఉండటానికి కొంత వరకు మీరే కారణం. అప్పుడు నేను మీ స్టూడెంటుని. నా భావాలు మీతో చెప్పడానికి భయపడేవాడిని. ఇప్పుడు భయపడను. నేను మూడేళ్ళ డిబార్ కావడానికి మీరే కారణం. ఆ రోజు సాయంత్రం నన్ను మీ ఇంటికి పిలిచి అదేదో నా మంచికే అన్నట్టూ. నాకేదో మేలు చేసినట్టూ మాట్లాడేరు మీరు. కాని మాష్టారూ, నేను మా వాళ్ళముందు తలెత్తుకోలేకపోయాను. పరీక్షలో కాపీకొట్టి డిబారైన వాడని అందరూ నన్ను చివరికి మా సీత- సీత అని మా మేనమామ కూతురుండేదిలెండి. నా ఆశలన్నీ దానిమీదే పెట్టుకున్నాను, అదికూడా నన్ను హీనంగా. నీచంగా చూసింది. దానికి యింకెవరితోనో పెళ్ళయిపోయింది. మా ఫాదర్ బాగా డబ్బున్నవాడుకాడు. పరువూ ప్రతిష్ఠా కోసం ప్రాణాలిచ్చే ఆయన, నన్ను మూడేళ్ళపాటు పనీపాటూ లేకుండా పోషించడానికి చాలా చికాకు చూపించేవాడు. బీయస్సీ అయినా పూర్తిచెయ్యని వాడికి ఉద్యోగం ఎవడిస్తాడు? చివరికి ఇంట్లోంచి పారిపోయి మిలిటరీలోచేరాను. మాతృదేశానికి కాలు బలి ఇచ్చేశాను. మీ ఆదర్శాలకి నా భవిష్యత్తు బలి ఇచ్చేసినట్టు" విచారంగా నవ్వాడు గోపాల్.

మాష్టారు ఆశ్చర్యపడ్డారు. "నాకా? నా ఆదర్శాలకి నువ్వు బలై పోవడమేమిటి?" అన్నారు.

"అవును మాష్టారూ. పరీక్షహాల్లో కాపీ కొట్టనివ్వ కూడదని మీ ప్రిన్సిపుల్ మాత్రమే మీరు చూసుకున్నారుగాని. దానివల్ల ఓ కుర్రాడి జీవితం నాశనమైపోయినా మీరు పట్టించుకోలేదు."

"నన్ను చాలా అపార్థం చేసుకున్నావు నాయనా. నేను నా జీవితంలో నాకు తెలిసినంతవరకు ఎవ్వరికీ ఏ అపకారం తలపెట్టలేదు" అన్నారు ఆందోళనగా.

"తెలిసి చేయకపోవచ్చు మాస్టారూ! కాని హాని జరుగుతున్నా తెలుసుకోకపోవడం భావ్యమేనంటారా? మీరప్పుడు [illegible] హాయిగా ఉండేవాడినో!"

మాషారికంతా అయోమయంగా ఉంది. "అయితే విద్యార్థుల్ని తప్పక కాపీకొట్టుకోనివ్వాలంటావా నాయనా? అలా అయితే మంచి టీచర్లమవుతామా?"

"అలా అనను మాషారూ. కాని సమాజం, పరిస్థితులూ, చుట్టూ ఏం జరుగుతూందో తెలుసుకోవడం అవసరం. అన్ని రూముల్లో, అన్ని కాలేజీల్లో మాస్ కాపీయింగ్ జరుగుతుండగా నేనున్న ఒక్క రూమ్‌లోనూ 'పవిత్రత' కాపాడతాననుకోవడం అవివేకం. ఒళ్ళంతా గజ్జి పట్టినా గమనించక మొహంమాత్రం సబ్బురుద్ది. పౌడరు పులిమినట్టుంటుంది. తెలివైన విద్యార్థులు కూడా కాపీ కొట్టవలసిన అవసరం ఎందుకొచ్చిందో తెలుసుకుని. జబ్బెక్కడో అక్కడ మందు వెయ్యాలి మాష్టారూ! విద్యార్థుల్లో అశాంతి. అసంతృప్తి యెందుకున్నాయో తెలుసుకుని, లార్జ్ స్కేల్‌లో ప్రభుత్వ సహాయంతో వాటిని నివారించాలిగాని, మీలాంటి వొకరిద్దరు మీకు తోచినప్పుడు వొకరిద్దరి భవిష్యత్తు నాశనం చేయడంద్వారా ఏం సాధించగలరు? మీరేం సాధించారు? మీ వ్యక్తిగతమైన ఆదర్శం నిలబెట్టుకున్నందుకు మీకు సంతోషంగానే పుండచ్చు. కాని దానివల్ల నష్టపోయినవాణ్ణి నేను. క్షమించండి మాష్టారూ! నేనిలా మాట్లాడి మీకు బాధ కలిగిస్తున్నానేమో! కాని ఇన్నేళ్ళయి మీరు ఎప్పుడైనా కనిపిస్తే ఈ నాలుగు ముక్కలూ చెప్పి నా గుండె బరువు దించుకోవాలని ఎదురు చూస్తున్నాను. ఇన్నాళ్ళకు నన్ను కరుణించి నాకు కనిపించారు. ఇక వస్తాను మాషారూ. నమస్తే". లేచి వెళ్ళిపోయాడు గోపాల్, చంకలకింద క్రలు తాటించుకుంటూ.

గోపాల్ వెళ్ళినవైపే చూస్తూ ఆలోచించారు మాష్టారు. ఆవేశంలో మాట్లాడినా అతడు చెప్పినదానిలో కొంత నిజం లేకపోలేదు. వ్యవస్థ దోషానికి వ్యక్తిని శిక్షించడం భావ్యమేనా? కాని, వ్యక్తిలేని వ్యవస్థ ఏదీ? వ్యక్తి మారకుండా వ్యవస్థ ఎలా మారుతుంది? సమాజం అంతా మారేదాకా యెదురు చూస్తూ కూర్చోవడమేనా? చేతులు కట్టుకు కూర్చుంటే సమాజం మారుతుందా?

మాష్టారికి ఈ ప్రశ్నలకి సమాధానాలు దొరకలేదు. ఆ రాత్రి ఆయనకి డైరీ రాయాలనీ అనిపించలేదు. ★

---

వనితావని - వంటలు

## గోల్ గప్పా

### వీటినే పానీపూరీ, గప్‌చుప్స్ అని కూడా అంటారు

కావలసిన వస్తువులు :

మైదాపిండి, 100 గ్రా. బొంబాయి రవ్వ, 200 గ్రా. మినపపిండి 200 గ్రా.

ఈ మూడూ కలిపి కాసిని చల్లటి నీళ్ళు పోసి ముద్దగా పూరీల పిండిలా కలుపుకోవాలి. తరువాత చిన్న చిన్న ఉండలుగా చేసి కాస్త మందంగా చిన్న చిన్న పూరీల మాదిరిగా వత్తాలి. ఈ పూరీలని పళ్ళెంలో గాని, తడి గుడ్డమీద గాని ఉంచి వాటిమీద ఇంకో.తడిగుడ్డ కప్పాలి. వీటిని మరిగే నూనెలో బాగా పొంగి గోధుమ రంగు వచ్చే వరకు వేయించి తీయాలి. 100 గ్రాముల పచ్చి బఠాణీలను ఒకరోజు ముందుగా నీళ్ళలో నానవేయాలి. నానిన బఠాణీలని కాస్త ఉప్పు వేసి వుడికించి వార్చుకోవాలి.

పానీకి కావలసిన వస్తువులు :

10–15 గ్రా. ఉప్పు, 10 గ్రా. మిరియాలు, కొంచెం జీలకర్ర, దాల్చిన చెక్క, అల్లంముక్క 2,3.ఉల్లిపాయలు, రెండు పుదీనా కట్టలు, 200 గ్రా. చింతపండు. ముందుగా మిరియాలు, జీలకర్ర, దాల్చిన చెక్క, అల్లం, ఉల్లిపాయలు, పుదీనా మెత్తగా రుబ్బుకోవాలి. చింతపండుని నీళ్ళలో నానవేసి పులుసు పిండుకోవాలి. ఈ చింతపండు పులుసుని నీళ్ళు పోసి సుమారు లీటరు వరకు చేసుకోవచ్చు. ఈ నీళ్ళలో రుబ్బి ఉంచుకున్న మసాలా ముద్ద ఉప్పువేసి కలపాలి. ఈ నీళ్ళను కుండలో పోసి గాని, ఫ్రిజ్‌లోగాని ఉంచితే చల్లగా బాగుంటుంది. పూరీకి పైన వేలితో రంధ్రం చేసి కాసిని ఉడకబెట్టిన బఠాణీలు వేసుకొని పైన నీరు పోసుకొని తింటే ఎంతో రుచిగా ఉంటాయి.

— జ్యోతి మధుసూదన్